ప్రభాత
JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । శనివారం 14-02-2026
Medchal - Malkajgiri । Saturday 14-02-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 259
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 259 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com






2 లో

# కాంగ్రెస్ పార్టీ జయభేరి

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తన పట్టును నిలుపుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. మున్సిపల్ ఎన్నికల తీర్పుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన నేపథ్యంలో.. తమ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలిపారని.. అందుకు నిదర్శనమే ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు అంటూ అభివర్ణించారు.

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలోని పేదలతోపాటు.. మధ్య తరగతి ప్రజల సంక్షేమం సహా వరల్డ్ క్లాస్ ప్రణాళికలు, కార్యాచరణతో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని.. గత 2 ఏళ్లలో జరిగిన అభివృద్ధి పనులకు పట్టణ, నగర ప్రజలు ఈ తీర్పు ద్వారా బదులు చెప్పారని ట్వీట్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వరించిన ఈ విజయం.. తమ మీద ఉన్న బాధ్యతను మరింత పెంచిందని వెల్లడించారు. ప్రతి మున్సిపాలిటీని, కార్పొరేషన్‌ను మరింత గొప్పగా డెవలప్ చేసి ఓటర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో అధిక స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులను గెలిపించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు ఈ సందర్భంగా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల విజయం లక్షల మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఫలితమని అభివర్ణించారు. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. భుజాలు కాయలు కాసేలా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతీ కార్యకర్తకు ఈ విజయం అంకితమని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతూ.. భవిష్యత్‌లో పురపాలికలు, నగరపాలికలను మరింత అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



2 లో

# సేవాతీర్థ్ ప్రారంభం

- రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం
- రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించేలా పీఎం రాహత్ అనే స్కీమ్
- రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఫ్రీగా వైద్యం అందించాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ
- ప్రమాదం జరిగినప్పటి నుంచి ఏడు రోజుల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని కేంద్రం స్పష్టం

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 :**

ప్రధాని మోదీ కొత్త పీఎంవో కార్యాలయం సేవాతీర్‌థ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించేలా పీఎం రాహత్ అనే స్కీమ్‌ను తీసుకొచ్చారు. దీని ప్రకారం రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించనున్నారు. ప్రధాని మోదీ కొత్త పీఎంవో కార్యాలయం సేవాతీర్‌థ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు స్కీమ్‌లకు ఆమోదం తెలిపారు. ఇందులో రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించేలా పీఎం రాహత్ అనే స్కీమ్‌ను తీసుకొచ్చారు. దీని ప్రకారం రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించనున్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఫ్రీగా వైద్యం అందించాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. రోడ్డు ప్రమాద బాధితుడిని ఆస్పత్రికి తీసుకొచ్చాక వైద్యం చేయాల్సి ఉంటుంది. వాళ్ల దగ్గర చికిత్సకు కావాల్సిన సౌకర్యాలు లేకుంటే మరో ఆస్పత్రికి పంపించాల్సి ఉంటుంది.



2 లో

# ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ రియాక్షన్

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తమ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. కొత్తగూడె కార్పొరేషన్‌లో సీపీఐకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెంలో హంగ్ ఫలితం వచ్చిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాజకీయం వేడెక్కింది.

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎన్నికల్లో తమ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, 750 వార్డుల్లో తమ పార్టీ విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. 117 స్థానాల్లో తమకు మంచి ఫలితాలు వచ్చాయని, 750 వార్డుల్లో విజయం సాధించామని తెలిపారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించిన కేటీఆర్.. ఇప్పటికే బేరసారాలు మొదలుపెట్టారని అన్నారు. సిగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోటీ చేశామని, ఆ పార్టీకి మద్దతు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకునేందుకు సీపీఐతో కలిసి పోటీ చేసినట్లు వెల్లడించారు.

# ఆ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

- ఏపీలో 108 డ్రైవర్లు, ఉద్యోగులకు జీతాలు పెంపు
- ఒక్కొక్కరికి నెలకు రూ.5వేలు
- ఉద్యోగులకు ఆటోమేటిక్ అప్‌గ్రేడేషన్‌పై నిర్ణయం
- ఐదేళ్లు, పదేళ్లు సర్వీసు పూర్తిచేసుకున్నవారికి

**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 13 :**



2 లో

ఆంధ్రప్రదేశ్‌లో 108 అంబులెన్స్ ఉద్యోగులకు తీపికబురు చెప్పారు. ప్రస్తుతం వారికి ఇస్తున్న జీతానికి అదనంగా నెలకు రూ.2వేలు పెంచారు.. అలాగే ఐదేళ్లు, పదేళ్లు సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ అప్‌గ్రేడేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో తమకు మరింత ఆర్థిక వెసులుబాటు కల్పించిందని 108 ఉద్యోగులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా థాంక్యూ సీఎం సార్ అంటూ 108 అంబులెన్సుల్లో పనిచేస్తున్న ఈఎంటీలు, పైలట్‌లు వాహనాల దగ్గర ప్లకార్డులు పట్టుకుని ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఈ ఉత్సాహంతో మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అయితే 108 ఉద్యోగులతో పాటుగా 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ ఉద్యోగులు, సిబ్బందికి అదనంగా జీతాలు అందిస్తున్నారు. వీరిలో ఐదేళ్లు సర్వీసు పూర్తిచేసిన ఉద్యోగులకు రూ.5వేలు చొప్పున.. కొత్తగా ఉద్యోగాల్లో చేరి ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి రూ.2వేలు చొప్పున జీతం పెంచింది. గతంలో పైలట్‌కు రూ.18వేలు జీతం ఇవ్వగా.. ఇప్పుడు రూ.23వేలకు పెరిగింది. గతంలో ఈఎంటీకి రూ.20వేలు ఉండగా.. ఇప్పుడు రూ.25వేలకు పెరిగింది. కొందరు పైలట్‌లకు రూ.20 వేలకు.. మరికొంతమంది ఈఎంటీకి రూ.23వేలకు జీతాలు పెరిగాయి. ఈ నెల నుంచి పెంచిన జీతాలు బ్యాంక్ అకౌంట్‌లలో జమ అయ్యాయి. అలాగే శ్లాబ్ అప్‌గ్రేషన్ చేయడంతో వారంతా ఆనందంలో ఉన్నారు. గతంలో ఒక్కో ఉద్యోగికి రెండు నెలల వేతనం, ఇంక్రిమెంట్లు, సెలవులు పెండింగ్ ఉన్నాయి. ఒక్కొక్కరికి రూ.60వేల నుంచి రూ.90వేలు బకాయి ఉంది. అయితే ఆయా జిల్లాల్లో రూ.4 వేల చొప్పున, జూనియర్ సిబ్బందికి అదనంగా మరో రూ.5 వేల వరకు జీతాలు పెరిగాయని చెబుతున్నారు.

# బండి సంజయ్ ఇలాకాలో కమల వికాసం

- మేయర్ పీఠం కైవసం చేసుకున్న బీజేపీ..

కరీంనగర్ కార్పొరేషన్ మరోసారి బీజేపీకి తిరుగులేని కంచుకోట అని రుజువైంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతున్నప్పటికీ.. కరీంనగర్‌లో మాత్రం కమలం వికసించింది. ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన బీజేపీ.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని తన రాజకీయ సత్తాను చాటింది.




2 లో

# చిట్యాలలో ప్రత్యేక విజయం

- కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో దుమ్మురేపిన కాంగ్రెస్
- ట్రాన్స్‌జెండర్ స్వతంత్ర అభ్యర్థి కావేరి (సుధాకర్) వార్డు 1లో చారిత్రాత్మక విజయం

**జయభేరి, చిట్యాల :**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు - 2026లో కాంగ్రెస్ హవా కొనసాగింది.. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యాన్ని సాధించి 800 మార్కును దాటింది.



2 లో

# కొంపముంచిన బీఆర్ఎస్ నేతలు

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## సేవాతీర్థ్ ప్రారంభం

ఇందుకోసం ఆ ఆస్పత్రి వాళ్లే రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలి. బాధితుడు ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత వైద్య సేవలకు సంబంధించిన బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఏడు రోజుల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. ఇది లాఉండగా లక్‌పతీదీదీల సంఖ్యను కూడా మార్చి 2029 నాటికి రెట్టింపు చేస్తామని మోదీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పటిదాకా ఈ టార్గెట్ 3 కోట్లు ఉండగా.. ఇప్పుడు దీన్ని ఆరు కోట్లకు పెంచారు. మరోవైపు స్టార్టప్ సిస్టమ్‌ను వేగవంతం చేయడం కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రధాని మోదీ సంతకాలు చేశారు. అలాగే వ్యవసాయ మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు రూ.2 లక్షల కోట్ల వరకు నిధులు పెంచారు.

## ఆ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

వేతనాలు పెంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆర్థిక పెంపుదల నిర్ణయాలపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల నుంచి స్లాబ్ అప్డేషన్ చేసిన వేతనాలు అందించడంతో ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆపదలో ఉన్నవారికి విధి నిర్వహణలో మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

## ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ రియాక్షన్

కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్ ఫలితం వచ్చింది. దీంతో సీపీఐకి ఓపెన్ అన్‌కండిషనల్ ఆఫర్ కేటీఆర్ ప్రకటించారు. మేయర్ సీటు సీపీఐకే ఇస్తామని, కలిసొస్తామంటే రెడీ అంటూ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీని నిలువరించడం కోసం సిద్ధమని ప్రకటించారు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను కాంగ్రెస్, సీపీఐకి చెరో 22 స్థానాలు వచ్చాయి. ఇక మిగతా చోట్ల బీఆర్ఎస్ 8, బీజేపీ 1, సీపీఎం 1, స్వతంత్రులు 6 చోట్ల గెలుపొందారు. కూనంనేని, ఎంపీ రఘురామిరెడ్డి ఇద్దరికీ చెరో ఎక్స్‌అఫీషియోతో కూడా హంగ్ ఏర్పడనుంది. పొత్తు లేకపోవడంతో హంగ్ ఏర్పడగా.. బీఆర్ఎస్ కూడా కలిసొస్తుందనే ఆశలో సీపీఐ ఉంది. కేటీఆర్ సీపీఐకు ఓపెన్ ఆఫర్ ప్రకటించడంతో ఏం జరుగుతుందనేది ఉత్కంఠగా మారింది.

ఇక మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీజేపీ బలం పెరిగిందన్న ఆయన.. బీఆర్ఎస్ ఓట్ల శాతం తగ్గిందన్నారు. కొత్తగూడెం, వైరాలో తొలిసారి విజయం సాధించామని, దాదాపు 20 శాతం ఓట్లు తమకు పెరిగాయన్నారు. ఇండిపెండెంట్ల మద్దతుతో మరికొన్ని ఛైర్మన్ సీట్లు గెలుస్తామని, మజ్లిస్ డైరెక్షన్‌లో ముస్లిం ఓటర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటేశారన్నారు. నారాయణపేట, ఆదిలాబాద్‌లో విజయం సాధిస్తామని, 350 వార్డులు గెలుస్తామన్నారు.

## చిట్యాలలో ప్రత్యేక విజయం

నల్గొండ జిల్లా చిట్యాల ఫలితాల్లో ఆసక్తికరమైన రిజల్ట్ కనిపించింది. సమాజంలో ఇప్పటికీ కాస్త చిన్నచూపునకు గురయ్యే ట్రాన్స్‌జెండర్ల నుంచి పోటీలో దిగిన అభ్యర్థి మున్సిపల్ పోరులో విజేతగా నిలిచారు. చిట్యాల మున్సిపాలిటిలోని ఒకటో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలిచిన సుధాకర్ అలియాస్ కావేరి విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి కావేరి 101 ఓట్లతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రజాసమస్యలు పరిష్కరించే దిశగానే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ఊరి ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు సంతోషంగా ఉందన్నారు. తన గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ రుణపడి ఉంటానని చెప్పారు కావేరి. నివేదికల ప్రకారం, కౌంటింగ్ ట్రెండ్‌లు అందుబాటులో ఉన్న 1,615 వార్డులలో, కాంగ్రెస్ 876, బిఆర్ఎస్ 462, బిజెపి 138, ఇతరులు 139 వార్డులలో ఆధిక్యంలో ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 116 మునిసిపాలిటీలు, ఏడు మునిసిపల్ కార్పొరేషన్ల కౌంటింగ్ రాష్ట్రవ్యాప్తంగా 123 కేంద్రాలలో నిర్వహించారు.

## బండి సంజయ్ ఇలాకాలో కమల వికాసం

■ మేయర్ పీఠం కైవసం చేసుకున్న బీజేపీ..



జయభేరి, కరీంనగర్ :

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఆశించినంత ఫలితాలు రాలేదు. అయితే బండి సంజయ్ ఇలాఖా కరీంనగర్ కార్పొరేషన్‌లో కమలం పార్టీ సత్తా చాటి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతున్నప్పటికీ, ఉత్తర తెలంగాణకు రాజకీయ గుండెకాయ వంటి కరీంనగర్‌లో మాత్రం కమలం వికసించింది. ఈ విజయంతో కరీంనగర్ మరోసారి బీజేపీకి, ముఖ్యంగా బండి సంజయ్‌కు తిరుగులేని కంచుకోట అని రుజువు అయ్యింది. మొత్తం 66 డివిజన్లకు జరిగిన ఈ హోరాహోరీ పోరులో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. ఫలితాలను పరిశీలిస్తే.. బీజేపీ 33 స్థానాల్లో ఘనవిజయం సాధించగా, కాంగ్రెస్ 12, బీఆర్ఎస్ 9, ఎంఐఎం 7, ఇతరులు 5 స్థానాలకే పరిమితమయ్యారు. గతంలో ఇక్కడ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మూడవ స్థానానికి పడిపోవడం గమనార్హం. కాంగ్రెస్ తన బలాన్ని కొంత మేర పెంచుకున్నప్పటికీ బీజేపీ జోరును అడ్డుకోవడంలో విఫలమైంది. కరీంనగర్ కార్పొరేషన్‌లో మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్ 34. బీజేపీ 33 స్థానాలతో మెజారిటీకి కేవలం ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఈ తరుణంలో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్స్‌అఫీషియో ఓటు బీజేపీకి శ్రీరామరక్షగా మారింది. ఈ ఓటుతో బీజేపీ బలం 34కు చేరుకోవడంతో ఎటువంటి రాజకీయ సమీకరణలు లేదా ఇతర పార్టీల మద్దతు అవసరం లేకుండానే మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. ఈ విజయం బండి సంజయ్ కృషికి నిదర్శనమని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఎన్నికల ప్రచారంలో ఆయన చేసిన పాదయాత్రలు, హిందూత్వ ఎజెండా, అభివృద్ధి నినాదం ఓటర్లను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పాత నగరంలోని డివిజన్లలో కూడా బీజేపీ గట్టి పోటీ ఇచ్చి స్థానాలను గెలుచుకోవడం విశేషం. ఎంఐఎం 7 స్థానాలకే పరిమితం కావడం, ముస్లిం ఓట్ల చీలిక కూడా బీజేపీకి కలిసొచ్చిన అంశాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# కొంపముంచిన బీఆర్ఎస్ నేతలు

■ మున్సిపల్ ఎన్నికల్లో ఇతర అభ్యర్థుల తరపున ప్రచారం

■ యాదగిరిగుట్టలో రహస్యంగా ఓటర్లను కలిసి మంతనాలు జరిపిన వైనం



జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 13 :

యాదగిరిగుట్ట బీఆర్ఎస్‌లో కొందరు చేసిన పని ముక్కు మీద వేలు వేసుకునేలా ఉంది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఓటమికి ముఖ్య నాయకులే కారణమయ్యారనే వార్తలు కోడైకూస్తున్నాయి.

పార్టీ అభ్యర్థికి కాకుండా ఇతర, ఇండిపెండెంట్ అభ్యర్థులకు తమ మద్దతు తెలిపి బీఆర్ఎస్ ఓటమిలో కీలక భూమిక పోషించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గానూ ఒకటి ఏకగ్రీవం కాగా మిగతా 11 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 8,బీజేపీ 2,సీపీఐ 1, బీఆర్ఎస్ 1 గెలిచింది. అయితే పార్టీ యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో ఘోర ఓటమికి కారణమం పలువురు కీలక నేతలే కారణమని చెప్పొచ్చు.

1వ వార్డులో బీజేపీ,కాంగ్రెస్‌కు పలువురు బీఆర్ఎస్ నేతలు మద్దతు తెలిపారు. 2,3 వార్డుల్లో ఎలాగైనా బీఆర్ఎస్ గెలుస్తుందనే నమ్మకం ఉన్నా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో కొందరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌కు పనిచేసినట్లు తెలుస్తోంది. ఇక నాలుగో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి తరపున నేతలు,కార్యకర్తలు గట్టిగానే ప్రయత్నం చేసినా ఆ స్థానంలో కాంగ్రెస్ గెలిచింది. ఐదో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి తరపున ప్రచారం చేయాల్సిన నేతలు ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు తెలిపారు.

అంతే కాకుండా బీఆర్ఎస్ సీనియర్,కీలక నేతలు రహస్యంగా ఓటర్లను కలిసి ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. దీంతో ఖచ్చితంగా గెలుస్తామనుకున్న ఐదో వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేసింది. ఇక ఆరో వార్డులో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇవ్వగా, ఏడో వార్డులో బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది. తొమ్మిదో వార్డులో కూడా కాంగ్రెస్,బీఆర్ఎస్ మధ్య హోరా హోరీ పోరు జరిగినా అతి తక్కువ ఓట్లతో కాంగ్రెస్ బయటపడింది.

10 ఏకగ్రీవం కాగా, 11వ వార్డులో అభ్యర్థి ప్రచారం తూతూ మంత్రంగానే సాగిందనే చెప్పొచ్చు. బీఆర్ఎస్‌లోని కీలక నేతకు 11వ వార్డు బాధ్యతలు అప్పగించినా సరిగా ప్రచారం చేయకపోవడం,అక్కడి కాంగ్రెస్ అభ్యర్థికి రహస్యంగా మంతనాలు జరిపినట్లు, అందుకు బీఆర్ఎస్ ఓటమికి కారణమని నేతలు భావిస్తున్నారు.

ఇక 12వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పోటీలో ఉన్నా ఆ పార్టీకి చెందిన కీలక నేతలు సరిగా పనిచేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒక్క మున్సిపల్ ఎన్నికల్లోనే కాదు అసెంబ్లీ,పార్లమెంట్, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థులకు కాకుండా ఇతర పార్టీలకు మద్దతు తెలిపి సొమ్ము చేసుకున్నారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి. అయినా అలాంటి నేతలకు అధిష్టానం పెంచి పోషిస్తుందే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు వాళ్ల జాబితా పెరుగుతుందే తప్పా తగ్గడం లేదని,ఇప్పటికైనా బీఆర్ఎస్ అధిష్టానం మేల్కోకపోతే పార్టీ భూస్థాపితమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## గ్రేటర్ అప్పులు ఎవరు తీరుస్తారు




జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 13 :

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముఖచిత్రం మారిపోయింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా విభజించింది ప్రభుత్వం. అయితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం..తర్వాత వార్డుల విభజన..కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఓ వైపు సికింద్రాబాద్ పేరే లేకుండా చేశారని లష్కర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జంట నగరాల్లో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న సికింద్రాబాద్ ప్రాంతాన్ని మల్కాజ్‌గిరిలో సగం.. హైదరాబాద్ కార్పొరేషన్‌లో సగం కలిపేసి.. సికింద్రాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు లేకుండా చేశారని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. తాము అధికారంలోకి వచ్చాక సికింద్రాబాద్‌ను జిల్లా చేస్తామంటూ ప్రకటించింది. ఇక జనగణన నోటిఫికేషన్ రిలీజ్ అయ్యాక.. గ్రేటర్‌లో వార్డుల విభజన, కార్పొరేషన్ల ఏర్పాటు చేశారని ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పైగా కొత్త కార్పొరేషన్ల ఏర్పాటులో..కోర్ హైదరాబాద్ రీజియన్‌లో ఎంఐఎం బలం పెరిగేలా కుట్రకు తెరలేపారని కమలనాథులు మండిపడుతున్నారు. రాజకీయ అభ్యంతరాలు ఇలా ఉండగా..ప్రభుత్వం మాత్రం అడ్మినిస్ట్రేషన్ పరంగా తన పని తాను చేసుకుపోతోంది. మూడు కార్పొరేషన్లకు కలిపి ఒకే స్పెషల్ ఆఫీసర్‌ను వేసింది సర్కార్. పైగా కొత్తగా సర్కార్ తీసుకొచ్చిన కొన్ని మార్పులు కార్పొరేషన్ల అధికారాలనే కాదు..ఆర్థిన వనరులను కూడా తగ్గించి పూర్తిగా ప్రభుత్వం పైనే డిపెండ్ అయ్యే పరిస్థితిని తీసుకొస్తుందన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. పరిధిలో ఉన్న శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్ల నుంచి గతంలో బల్దియాకు భారీ ఆస్తి పన్ను, టౌన్ ప్లానింగ్ నిర్మాణ ఫీజులతో ఆదాయం వచ్చేది. ఇప్పుడా మూడు జోన్లను వేర్వేరు కార్పొరేషన్లలో కలిపేశారు. ఇక ప్రస్తుతం ఉన్న పరిధిలో సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలో నిర్మాణానికి అవకాశం ఉండే భూములు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో విభజిత ప్రాంతం నుంచి వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉంటుందనేది అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఇన్ కమ్ తగ్గి.. మెయింటెనెన్స్ ఖర్చులు మాత్రం భారంగా మారే అవకాశం ఉందంటున్నారు పలువురు అధికారులుఇక మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి..నిర్మాణ అనుమతుల విషయంలో భారీ మార్పులు తీసుకొచ్చింది ప్రభుత్వం. 10 ఫ్లోర్ల వరకు మాత్రమే అనుమతులు అధికారం కార్పొరేషన్ అధికారులకు ఇచ్చింది. 10 ఫ్లోర్ల కంటే ఎక్కువ ఉండే అన్ని నిర్మాణాలకు ద్వారా పర్మిషన్లు ఇవ్వాలని డిసైడ్ చేసింది ప్రభుత్వం. గ్రేటర్ చుట్టూ జరగబోయే పెద్ద పెద్ద నిర్మాణాలకు సంబంధించిన ఫీజులు..నిర్మాణ అనుమతుల ఫీజులు మొత్తంఖజానాకు చేరే అవకాశం ఉందంటున్నారు.ఇప్పటికే రిజిస్ట్రేషన్ల సందర్భం కార్పొరేషన్లకు రావాల్సిన నొటేషన్ ఫీజు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. ఇలా మూడు కార్పొరేషన్లకు వచ్చే నిర్మాణ అనుమతుల ఫీజు భారీగా తగ్గిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి. దాంతో ఆర్థిక వనరులు తగ్గనున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలో సూపర్ పవర్‌గా మారే అవకాశం కనిపిస్తుంది. ఇక హైడ్రాకు ఇప్పటికే ఫైర్ సేఫ్టీ, మాన్ సూన్ ఎమర్జెన్సీ టీముల నిర్వహణ బాధ్యతలు అప్పగించింది సర్కార్.ఇలా కార్పొరేషన్ అధికారులు చేయాల్సిన పనులన్నీ హైడ్రాకు, వెళ్లిపోయాయన్న చర్చ ఉంది. ఇక మూడు కార్పొరేషన్లకు కలిపి జయేష్ రంజన్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడంతో..కార్పొరేషన్లు ఏం పని చేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ కానుంది. ఇలా ఒకవైపు స్పెషల్ ఆఫీసర్..ఇంకోవైపు.మరోవైపు హైడ్రా..మధ్యలో కార్పొరేషన్లు అన్నట్లు మారిపోనుంది పరిస్థితి2016 నుంచి 7వేల కోట్లకు పైగా అప్పులు చేసింది . ప్రస్తుతం 4860 కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. వీటిని మూడు కార్పొరేషన్లకు ఎలా పంచుతారన్నది క్లారిటీ రాలేదు. ఒకవైపు ఆదాయం తగ్గిపోవడం, మరొక వైపు కార్పొరేషన్ పవర్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, హైడ్రా పట్టు సాధిస్తుండడంతో..మూడు కార్పొరేషన్లు ఎలా ముందుకు వెళ్తాయనేది హాట్ టాపిక్ అయ్యింది. కేవలం నిర్వహణ పనులు మాత్రమే ఈ కార్పొరేషన్లు చేపట్టే అవకాశం ఉంది.ఇక కార్పొరేషన్ల ముందున్న అతి పెద్ద సమస్య ఉద్యోగుల కొరత. కోర్ నే సిబ్బంది, అధికారుల కొరత తీవ్రంగా ఉండేది. ఉన్నవారిలోనే మూడు కార్పొరేషన్లకు చాలామందిని బదిలీ చేశారు. దాంతో లో ఉన్న సిబ్బంది తగ్గిపోగా..మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలో కూడా సరైన సిబ్బంది లేరు. ఇలా ముందు చూపులేకుండా..వ్యవస్థలను సెట్‌రైట్ చేయకుండా.. ఆగ మేఘాలపై మూడు కార్పొరేషన్లు చేయడంతో వివాదాలు, సమస్యలు తలెత్తాయన్న టాక్ వినిపిస్తోంది.మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం అయినప్పటి నుంచి శివారు ప్రాంతాలతో పాటు లో కూడా పాలన పడకేసిన పరిస్థితి. వార్డులు, జోన్లు, సర్కిల్స్ అవిభజన అధికారుల కేటాయింపునకే టైమ్ సరిపోయింది. ఇప్పటికీ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీలో క్లారిటీ రాక దరఖాస్తులు పెండింగ్ ఉండిపోతున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలోనూ..నొటేషన్ల విషయంలోనూ సాగదీత కంటిన్యూ అవుతోంది. దీంతో గ్రేటర్‌లో విలీనం, విభజన, కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుతో లాభం కంటే నష్టమే ఎక్కువ ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఫైనల్‌గా సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## గతి శక్తి మల్టీమోడల్ కార్గో టెర్మినల్



జయభేరి, వరంగల్, ఫిబ్రవరి 13 :

తెలంగాణ రాష్ట్రంలో సరుకు రవాణా రంగం సరికొత్త పుంతలు తొక్కనుంది. దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలతో రాష్ట్రంలోని మొట్టమొదటి 'గతి శక్తి మల్టీమోడల్ కార్గో టెర్మినల్' వరంగల్ జిల్లాలో ఏర్పాటు కానుంది. చారిత్రక నగరమైన వరంగల్ సమీపంలోని తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ పరిధిలో ఈ మెగా ఫ్రైట్ టెర్మినల్ సేవలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటివరకు సరుకు రవాణా కోసం, కంటైనర్ల ఎగుమతి కోసం ఎక్కువగా హైదరాబాద్‌లోని సనత్‌నగర్ వంటి ప్రాంతాలపైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ ఈ కొత్త టెర్మినల్ రాకతో ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం మారబోతోంది.వరంగల్, హన్మకొండ చుట్టుపక్కల జిల్లాల్లో గ్రానైట్ పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులు (ముఖ్యంగా వరి, పత్తి, మిర్చి), టెక్స్‌టైల్స్ వ్యాపారం విస్తృతంగా ఉంది. ఈ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు లేదా ఓడరేవులకు తరలించడానికి రోడ్డు మార్గంపై ఆధారపడటం వల్ల రవాణా భారం అధికమయ్యేది. ఇప్పుడు రైల్వే శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ అత్యాధునిక టెర్మినల్ద్వారా తక్కువ ఖర్చుతో, సురక్షితంగా సరుకులను రవాణా చేసే వెసులుబాటు కలుగుతుంది. ఈ టెర్మినల్‌లో భారీ కంటైనర్లను హ్యాండిల్ చేయడానికి, నిల్వ చేయడానికి, ట్రక్కుల నుండి రైల్వే వ్యాగన్లకు సరుకు మార్చడానికి అధునాతన యంత్రాలను ఏర్పాటు చేశారు.ఇది కేవలం రవాణా కేంద్రంగానే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ టెర్మినల్ చుట్టూ లాజిస్టిక్స్ పార్కులు, గోదాములు వెలిసే అవకాశం ఉండటంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 'గతి శక్తి' విధానంలో భాగంగా దీనిని అభివృద్ధి చేశారు. ఈ టెర్మినల్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే, వరంగల్ నగరం తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద వాణిజ్య, రవాణా కేంద్రంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి

జయభేరి, వరంగల్ :

పరకాలలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మాందారిపేట గోవిందపూర్ గుట్టల వద్ద మలుపు వద్ద టిప్పర్ బోల్తాపడటంతో డ్రైవర్ దేవేందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్ కి ఎవరు అడ్డురాలేదని, డ్రైవర్ తప్పిదం వల్లే ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నేత్రపర్వంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

- శాస్త్రోక్తంగా ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వనము, అగ్నిప్రతిష్ట

జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 13:

తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన కొలువైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, అగ్నిప్రతిష్టను ఆలయ సిద్ధాంతి, ప్రధానార్చకులు, అర్చకులు, పారాయణికులు, పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నిత్య హవనములు,శివపంచాక్షరీ జపములు, నందీశ్వర పారాయణములు, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములను వేదోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నిత్య పారాయణములతో పాటు హవనములు, మూలమంత్ర జపములు, మహామంత్ర పుష్ప పఠనములు, లఘుపూర్ణాహుతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో ఉదయం ధ్వజారోహణంలో భాగంగా నందీశ్వరుని ధ్వజపటముపై చిత్రీకరించి ఆరాధనలు గావించి శ్రీస్మార్తాగమ ప్రకారం పాంచాహ్నిక దీక్షతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్ల దర్శనార్థం వచ్చిన భక్తులకు శివరాత్రి బ్రహ్మోత్సవాల విశిష్టతను అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్,అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణం.. శివరాత్రి మహోత్సవాలలో భాగంగా నేడు కల్యాణమహోత్సవం జరగనుంది. ఉదయం ఆలయంలో రుద్రహవనం జరుగుతుందని అధికారులు తెలిపారు. రాత్రి 7 గంటలకు శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కల్యాణమహోత్సవం జరగనుందని అధికారులు తెలిపారు.





# యాదగిరిగుట్టలో హస్తం హవా

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి 9 స్థానాలు కైవసం
- బీజేపీ రెండు, బీఆర్ఎస్ ఒక స్థానంలో గెలుపు

జయభేరి, యాదగిరిగుట్ట :

మున్సిపల్ ఎన్నికల్లో యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ తన హవాను కొనసాగించింది. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ కూటమి 9 స్థానాల్లో గెలిచి తన సత్తాను మరోసారి చాటుకుంది. 12 వార్డుల్లో ఇప్పటికే పదో వార్డు (కాంగ్రెస్) ఏకగ్రీవం కాగా 11 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 12 స్థానాల్లో కాంగ్రెస్ 8, కాంగ్రెస్ బలపర్చిన సీపీఐ ఒకటి, బీజేపీ రెండు, బీఆర్ఎస్ ఒక స్థానంలో గెలిచింది.

1వ వార్డు బోడ రాధ 429 ఓట్లు (బీజేపీ), 2వ వార్డు బూడిద మధు 607 ఓట్లు (కాంగ్రెస్), 3వ వార్డు బరిగె రమ్య రాంచందర్ 598 ఓట్లు (కాంగ్రెస్), 4వ వార్డు కాటబత్తిని స్వప్న ఆంజనేయులు 558 ఓట్లు (కాంగ్రెస్), 5వ వార్డు బిట్టు సరోజ హరీష్ 550 ఓట్లు (కాంగ్రెస్), 6వ వార్డు కర్రె మాధవి ప్రవీణ్ 574 ఓట్లు (బీజేపీ), 7వ వార్డు పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్ 562 ఓట్లు (కాంగ్రెస్), 8వ వార్డు పేరబోయిన సత్యనారాయణ 721 ఓట్లు (బీఆర్ఎస్), 9వ వార్డు సాదునేని ధనలక్ష్మీ మధుకర్ 538 ఓట్లు (కాంగ్రెస్), 10వ వార్డు గుండ్లపల్లి వాణీ భరత్ గౌడ్ ఏకగ్రీవం (కాంగ్రెస్), 11వ వార్డు ముక్కెర్ల మల్లేష్ యాదవ్ 494 ఓట్లు (కాంగ్రెస్), 12వ వార్డు బబ్బూరి శ్రీధర్ గౌడ్ 560 ఓట్లు (సీపీఐ) గెలిచారు.



### మున్సిపల్ చైర్మన్‌గా గుండ్లపల్లి వాణీ- భరత్‌గౌడ్ ఎన్నిక లాంఛనమే

యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గతంలోనే ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ కూటమి మొత్తం 9 స్థానాలు కైవసం చేసుకోవడంతో 10 వార్డుకు ఏకగ్రీవమైన గుండ్లపల్లి వాణీ భరత్‌గౌడ్ మున్సిపల్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించనున్నారు.



# రెండు చోట్ల వికసించిన కమలం యాదగిరిగుట్టలో సత్తా చాటిన కమలనాథులు

జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 13:

12 వార్డులు ఉన్న యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 7వ, 10వ వార్డులు మినహా మొత్తం 10 వార్డుల్లో పోటీ చేసి రెండు వార్డులను బిజెపి అభ్యర్థులు గెలుచుకున్నారు. ఒకటవ వార్డులో బోడ రాధసురేష్, ఆరవ వార్డులో కర్రే మాధవి ప్రవీణ్ గెలుపొందారు. ఆధ్యాత్మిక కేంద్రంలో తమ పార్టీ అభ్యర్థులు గెలవడంతో బిజెపిలో మరింత జోష్ పెరిగింది. ఒకవైపు స్థానిక సమస్యల పై పోరాడుతూనే.. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు చేస్తూ ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు ఆ పార్టీ సంపాదించుకుంది. సభలో తమ గొంతు వినిపించేందుకు కమలనాథులు ఉత్సాహంగా కనిపిస్తున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి సంస్థాగత పటిష్టత రోజురోజుకు పెరుగుతోంది. బిఆర్ఎస్ కన్నా బిజెపి మిన్న...అన్నట్లు బిఆర్ఎస్ అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకోగా బిజెపి రెండు స్థానాల్లో కూడా 90 ఓట్ల చొప్పున మెజారిటీ సాధించడం విశేషం. బిజెపి తన సత్తా చాటింది.



# పురపోరులో హస్తం ఘన విజయం

- హస్తానికి కారుకు మధ్య తీవ్ర ఉత్కంఠలో హస్తం గెలుపు
- బిజెపి ఒక స్థానం గెలుపు
- స్వతంత్ర అభ్యర్థి ఒకటి
- మొత్తం 28 వార్డులలో..హస్తం 15,కారు,11,బిజెపి 01, స్వతంత్ర అభ్యర్థి 01

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 13 :

పుర పోరులో ఘన విజయం సాధించిన హస్తం. పోరా హోరీగా ఉత్కంఠ పోరులు హస్తానికి కారుకు మధ్య పోటీలో షాద్ నగర్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో శుక్రవారం ఉత్కంఠ పోరులో వాడి వేడిగా కొనసాగిన ఎన్నికల కౌంటింగ్ లో అధికార పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. నామినేషన్ దాఖల నుండి అభ్యర్థులు ప్రచారంలో భాగంగా ఓటర్లను చైతన్య పరుస్తూ అభివృద్ధి చేస్తాం ,అండగా ఉంటాం, సంక్షేమం కోసం మా పోటీ అనే పదం నినాదాలతో ఓటర్లను మంచి మనసుతో ఆకట్టుకుని కారు, హస్తం ,బిజెపి, స్వతంత్ర అభ్యర్థి పలువురు ఘనవిజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా గెలుపుని నాయకులు గెలిపించిన ఓటర్లకు అభినందనలు తెలిపారు. అనంతరం తమకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. గెలుపొందిన కాంగ్రెస్ నేతలు జాబితా వార్డుల వారిగా.. 2వ వార్డు బచ్చలి నరేష్, 5వ వార్డు సింగపాగ శిరీష, 6వ వార్డు రాజు నాయక్, 7వ వార్డు కొప్పునూరు ప్రవీణ్, 10వ వార్డు నడి కూడా శ్రావణి, 12వ వార్డు కలంకార్ దిలీప్, 13వ వార్డు హరిద్వానా ముబారక్ అలీ ఖాన్, 14వ వార్డు అందేమోహన్, 15వ వార్డు మరియం బేగం సాదిక్, 17వ వార్డు నాజియో బేగం సర్వర్ పాషా, 18వ వార్డు సంతోషి బాయ్ చందు, 23వ వార్డు అగునూరి బస్వం, 24వ వార్డు విశాల విశ్వం, 25వ వార్డు పెంటయ్య, 27వ వార్డు మురళీమోహన్ (అప్పి).

బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా... 1వ వార్డు మహమ్మద్ గౌస్ జానీ, 3వ వార్డు అనంతరం అశోక్ యాదవ్, 4వ వార్డు చల్లావాని పాండు రంగారెడ్డి, 11వ వార్డు పిల్లి శారద శేఖర్, 16 వార్డు ఒగ్గు విజయలక్ష్మి కిషోర్, 19వ వార్డు పారిశ్రా బేగం అద్దు, 20వ వార్డు పినమోని గోపాల్, 21వ వార్డు టీజీ వసంత శ్రీనివాస్, 22వ వార్డు నడి కూడా అనిత రఘునాథ్ యాదవ్, 26వ వార్డు ఎస్పీ శివ, 28 వార్డు చేకూరి లక్ష్మీ ప్రసన్న వేణుగోపాల్.

బీజేపీ ఒక స్థానం.. 9వ వార్డు ప్యాట అశోక్ కుమార్. స్వతంత్ర అభ్యర్థి ఒకటి 8వ వార్డు సుధీర్.




# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 13 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మొత్తం 20 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని తన పట్టును నిరూపించుకుంది.పార్టీల వారీగా గెలుచుకున్న స్థానాలు: బీఆర్ఎస్: 11 వార్డులు, కాంగ్రెస్ : 07 వార్డులు, బీజేపీ : 01 వార్డు, స్వతంత్రులు : 01 వార్డు.

1. కప్పు మమత పోచయ్య, బీఆర్ఎస్, 2. గోలి మమత సంతోష్, బీఆర్ఎస్, 3. కాముని మురళి, బీఆర్ఎస్, 4. రొట్టెల శ్రీనివాస్, బీజేపీ, 5. మన్నే రూప వెంకటేష్, బీఆర్ఎస్, 6. బొగ్గుల స్వప్న సురేష్, బీఆర్ఎస్, 7. మన్నే విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్, 8. ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్, 10. కోట బాబు రాజు, బీఆర్ఎస్, 11. కొలిచేలిమేల భవానీ, బీఆర్ఎస్, 12. నరసింహా రెడ్డి, కాంగ్రెస్, 13. మర్కంటి భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్, 14. గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, కాంగ్రెస్, 15. నక్క సంతోషి రాములు, కాంగ్రెస్, 16. నాయిని సత్యలక్ష్మి, కాంగ్రెస్, 17. కళ్యాణ్ కర్ పద్మా భాయి నర్సింగ రావు, బీఆర్ఎస్, 18. మామిడి శ్రీదర్, బీఆర్ఎస్, 19. గంగిశెట్టి చందన, బీఆర్ఎస్, 20. అత్తెల్లి శ్రీనివాస్, స్వతంత్ర.



# గెలిచిన వారందరికీ కంగ్రాట్యులేషన్స్

- మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీ లలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా ఇలాగే విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతూ కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని సూచించారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.



# మజీద్ పూర్ సమీపంలో రోడ్డు ప్రమాదం

- రెండు టాటా ఏస్ వాహనాలు ఢీ
- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 14 :

ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన శామీర్ పేట్ మండలం మజీద్ పూర్ లోని బావర్చి సమీపంలో చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం సుమారు 5.30 నిమిషాలకు మజీద్ పూర్ సమీపంలోని బావర్చి వద్ద రెండు టాటా ఏస్ వాహనాలు వేగంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో అభిలాష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, పవన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది యాదమ్మ, రాజబాబు లు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# వెంకమ్మగూడలో భ్రమరాంబిక మల్లికార్జున బ్రహ్మోత్సవాలు

- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఆహ్వానించిన సర్పంచ్ గొర్లపల్లి అశోక్



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 13 :

మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని నందిగామ మండలం చేగూరు ఉమ్మడి గ్రామం వెంకమ్మగూడలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం లో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డినీ గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ప్రత్యేకంగా ఆహ్వానించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు, ధార్మిక వేడుకలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, వార్డు సభ్యులు గొర్లపల్లి స్వప్న విజయ్, గుండాల శ్రీనివాస్, గుండాల రవి, రాజు, యాదయ్య, గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ నెంబర్ చేవెళ్ల రాజయ్య, నరసింహ, మొగిలిగిద్ద గణేష్ గౌడ్, చేకూరి కార్తీక్, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనం

- 3మున్సిపాలిటీలలో సత్తా చాటిన కాంగ్రెస్ అభ్యర్థులు
- ఎమ్మెల్యే జిఎంఆర్ పనితనానికి పట్టం కట్టిన ఓటర్లు




జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని 3 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పనితనానికి ఓటర్లు పట్టం కట్టారు. ఆయన చేపడుతున్న పనులకు ఆకర్షితులై ఓటర్లు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆయనకు బాసటగా నిలిచారు.నియోజకవర్గంలో దేవరకద్ర, భూత్పూర్, కొత్తకోట మున్సిపాలిటీ లు ఉన్నాయి. వీటిలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల సంబంధించి ఓట్ల లెక్కింపు శుక్రవారం జరిగింది. ఇందులో దేవరకద్ర మున్సిపాలిటీలోని 12 సీట్లలో 6 సీట్లు కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్ 1, బీఆర్ఎస్ 4, బిజెపి 1 చొప్పున అభ్యర్థులు గెలుపొంది సీట్లు సాధించారు. అలాగే భూత్పూర్ మున్సిపాలిటీ లోని 10 సీట్లలో కాంగ్రెస్ 7, బిఆర్ఎస్ 1, బిజెపి 2. కొత్తకోట మున్సిపాలిటీలోని 15 సీట్లలో కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 3, బీజేపీ 1 ఇండిపెండెంట్ 1 చొప్పున సీట్లు చొప్పున అభ్యర్థులు గెలుపొందారు.

# బంజారా ప్రీమియర్ లీగ్ ప్రారంభం



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండలం కొన్నూర్ తాండ, నరసింగాపూర్ తాండల లలో బంజారా ప్రీమియర్ లీగ్ ను హైకోర్టు న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో భాగంగా కొన్నూరు తాండాలో బంజారా లీగ్ లో పాల్గొని టాస్ వేసి ఆయన ఈ లీగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, సరోజ్ మిత్రమండలి సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్కంఠభరితంగా మున్సిపల్ ఫలితాలు

- మూడుచింతలపల్లి చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కైవసం..
- అలియబాద్ మున్సిపాలిటీలో కీలకంగా మారిన భాజపా..
- ఎల్లంపేట్ పురపోరులో బిఆర్ఎస్ ఆధిక్యం..




**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. జిల్లాలో మూడు మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉత్కంఠగా ఓట్ల లెక్కింపు కొనసాగింది. ఎల్లంపేట్ మున్సిపాలిటీలో 24 వార్డులో జరిగిన ఎన్నికల్లో 12 స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ, 8 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ, 4 స్థానాల్లో భాజపా పార్టీ గెలుపొందాయి. ఛైర్మన్ పీఠానికి బలం లేకపోవడంతో అన్ని పార్టీలు వారివారి గెలుపొందిన అభ్యర్థులతో క్యాంపు రాజకీయాల్లోకి వెళ్లాయి. మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో 24 వార్డులలో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ 14, కాంగ్రెస్ 9, భాజపా 1 స్థానాల్లో గెలుపొందాయి. మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నికకు బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ లభించడంతో చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కైవసం అయింది. అలియబాద్ మున్సిపాలిటీలో 20 స్థానాలకు జరిగిన ఎన్నికలకు కాంగ్రెస్ 8, బిఆర్ఎస్ 7, భాజపా 3, బిఎస్పీ 1, ఇండిపెండెంట్ 1 స్థానంలో గెలుపొందారు. దింతో చైర్మన్ ఎన్నికకు ఏ పార్టీకి సరైన బలం లేకపోవడంతో భాజపా అభ్యర్థులు కీలకం కానున్నారు. జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ శాతం ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మొగ్గు చూపినట్లు ఫలితాలు బట్టి తెలుస్తుంది.

**ఎల్లంపేట్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు**

1వ వార్డు మామిళ్ళ బాలమణి విజయం (కాంగ్రెస్), 2వ వార్డు భూక్య శారద నాయక్ (భాజపా), 3వ వార్డు గూడూరు విజయలక్ష్మిమాధవ రెడ్డి (కాంగ్రెస్), 4వ వార్డు శాంతిరాజు (కాంగ్రెస్), 5వ వార్డు నునావత్ పార్వతితార్య నాయక్ (కాంగ్రెస్), 6వ వార్డు గుమ్మడిదల మహేశ్వరి (భాజపా), 7వ వార్డు బందెల కుమార్ (బిఆర్ఎస్), 8వ వార్డు లావుడియా శ్రీదేవిరమేష్ నాయక్ (బిఆర్ఎస్), 9వ వార్డు మాలోత్ రజిత (బిఆర్ఎస్), 10వ వార్డు శ్రీలత రమేష్ (బిఆర్ఎస్), 11వ వార్డు గోషిక అఖిల విజయం (బిఆర్ఎస్), 12వ వార్డు కల్పన మాణిక్య రావు (బిఆర్ఎస్), 13వ వార్డు సారా ముత్యాల్ గౌడ్ (కాంగ్రెస్), 14వ వార్డు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి (కాంగ్రెస్), 15వ వార్డు వేణు గౌడ్ (కాంగ్రెస్), 16వ వార్డు సురేష్ రెడ్డి (బిఆర్ఎస్), 17వ వార్డు దాది నర్సింహా (బిఆర్ఎస్), 18వ వార్డు ఓం ప్రకాష్‌గౌడ్ (బిఆర్ఎస్), 19వ వార్డు మేకల రజితదేవేందర్ రెడ్డి (భాజపా), 20వ వార్డు కత్తి వరలక్ష్మిసురేందర్ (బిఆర్ఎస్), 21వ వార్డు చిన్నోళ్ల భాస్కర్ (బిఆర్ఎస్), 22వ వార్డు సద్ది నిషిత రెడ్డి విజయం (బిఆర్ఎస్), 23వ వార్డు మహమ్మద్ హారీఫ్ (కాంగ్రెస్), 24వ వార్డు వచపల్లి అర్చన (భాజపా).

**మూడుచింతలపల్లిమున్సిపల్ఎన్నికలఫలితాలు**

1 వార్డు పాపిరెడ్డి (కాంగ్రెస్), 2వ వార్డు వంగ ప్రియాంక (బీజేపీ), 3వ వార్డు శ్రీవాణి (కాంగ్రెస్), 4 వార్డు జాము రవి (బిఆర్ఎస్), 5వ వార్డు సరిత (బిఆర్ఎస్), 6వ వార్డు నీరజ్ గౌడ్ (బిఆర్ఎస్), 7 వార్డు నవీన్ (బిఆర్ఎస్), 8వ వార్డు దోసకాయల లత (కాంగ్రెస్), 9వ వార్డు శ్రీలత (కాంగ్రెస్), 10 వార్డు గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్), 11వ వార్డు కొల్లాస్ రాజు (బిఆర్ఎస్), 12వ వార్డు మౌనిక (బిఆర్ఎస్), 13 వార్డు విష్ణువర్ధన్ రెడ్డి (బిఆర్ఎస్), 14వ జంగా రెడ్డి (బిఆర్ఎస్), 15 వార్డు స్వప్న (కాంగ్రెస్), 16వ వార్డు శశిరేఖా (బిఆర్ఎస్), 17వ వార్డు మహేశ్వరి (బిఆర్ఎస్), 18 వార్డు జ్యోతి (బిఆర్ఎస్), 19వ రమేష్ (బిఆర్ఎస్), 20వ వార్డు మల్లేష్ (కాంగ్రెస్), 21 వ వార్డు జీలకర లత (కాంగ్రెస్), 22వ వార్డు అజయ్ కుమార్ (బిఆర్ఎస్), 23వ వార్డు ప్రభాకర్ (కాంగ్రెస్), 24వ వార్డు మాధవి (బిఆర్ఎస్).

**అలియబాద్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు**

1 వార్డు వెంకటేష్ (బిఆర్ఎస్), 2వ వార్డు గుర్కాల దీపా సాయి కృష్ణ (కాంగ్రెస్), 3వ వార్డు దాసరి రవి (బిఆర్ఎస్), 4 వార్డు దీపిక (బీజేపీ), 5వ వార్డు కన్ రెడ్డి మాలతి (బీజేపీ), 6వ వార్డు కైరా గణేష్ (బీజేపీ), 7 వార్డు గదే వెంకటేష్ (స్వసంత్ర అభ్యర్థి), 8వ వార్డు కంఠం శిరీష కృష్ణారెడ్డి (కాంగ్రెస్), 9వ వార్డు వడగం యమునా (బిఆర్ఎస్), 10 వార్డు వనజ అశోక్ రెడ్డి (కాంగ్రెస్), 11వ వార్డు సామల జశ్వంత్ రెడ్డీ (కాంగ్రెస్), 12వ వార్డు లింగోల హనుమాన్ దాస్ (బిఆర్ఎస్), 13 వార్డు యూసఫ్ బాబా (బిఆర్ఎస్), 14వ వార్డు తలారి మౌనిక (కాంగ్రెస్), 16 వార్డు చిందు వనజ (బిఆర్ఎస్), 17వ వార్డు ముద్దం సుధాకర్ రెడ్డి (కాంగ్రెస్), 18వ గూదె వెంకటేష్ (బీఎస్పీ), 19 వార్డు గుర్కా కుమార్ (బిఆర్ఎస్), 20వ వంగారి మౌనిక (కాంగ్రెస్).



## గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే ఆల

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు శుక్రవారం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గెలిచి వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థులను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. మాజీ ఎమ్మెల్యే ఆలను కలిసిన వారిలో గెలుపొందిన దేవరకద్ర మున్సిపాలిటీ అభ్యర్థులు యుగేందర్ రెడ్డి, కొండల్ లతోపాటు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా బాగా రాణించాలని మాజీ ఎమ్మెల్యే వారికి సూచించారు. గెలుపు కోసం అభ్యర్థులు చేసిన కృషిని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల బహుకరణ



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 13 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి అయిదవ వార్డు సభ్యులు ఎరుకల హరీష్‌గౌడ్ విద్యార్థులకు కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలు కింద కూర్చోవడం ఇబ్బందిగా ఉందని గుర్తించి తన సొంత నిధులతో అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలను అందజేసినట్టు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో బ్లాక్ బోర్డును పోగుల ప్రశాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, గ్రామస్తులు నాగపురి రమేష్, కొక్కొండ రాము, తోడేటి వెంకటేష్, ఇటుక పల్లి భాస్కర్, గడ్డమీది మధు, అంగన్వాడీ టీచర్లు నారా భాగ్య, పలుగుల సరిత, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానోత్సవం




**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 13 :**

తుర్కపల్లి మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచుల ఈసీఐఎల్ లోని కోరల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞాపకతో పాటు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలానికి అతి చేరువలో ఉన్న ఈసీఐఎల్ లోని 50 పడకల మహిళలు, పిల్లల కు అన్ని రకాల వైద్య సేవలు అందించే కోరన్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనాపురం సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి, దయ్యం బండ తండా సర్పంచ్ వాకుడోత్ సుధాకర్ నాయక్, ఇబ్రహీంపురం సర్పంచ్ మన్నెపు రజిత, వేల్పు పల్లి సర్పంచ్ గుండా సైదులు పాల్గొన్నారు.

## మరమ్మత్తు పనులకు శ్రీకారం



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 13:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో ఒకటవ వార్డులో మోరి పనులను మరమ్మత్తురు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు లో జివిలికపల్లి మల్ల ఇంటి వద్ద ప్యాచ్ వర్క్ మోరి స్లాబ్ వేయించడం జరిగిందని ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు సభ్యుడు బోయిని అరవింద్, మూడో వార్డు సభ్యుడు సోమల కరుణాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానామెట్ లో హైడ్రా కూల్చివేతలు

- అడ్డుకున్న స్థానికులు

**జయభేరి, హైదరాబాద్ :**

మాదాపూర్ ఖానామెట్ లోని సర్వేనెంబర్ 55 లో 2.5 రెండున్నర ఎకరాలలో ఉన్న అర్ధనారీశ్వర టెంపుల్ వెలుపలే వెలసిన షాపులను హైడ్రాధికారులు కూల్చివేశారు. ఈ కూల్చివేతలకు ఆలయ సభ్యులు, పూజారులు, స్థానికులు అడ్డుకున్నారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా స్టేటస్కో ఉండంగా దౌర్జన్యంగా కూల్చివేతలు చేపడుతున్నారని ఆరోపించారు. అధికారుల తో అడ్డుకునే క్రమంలో యుద్ధ వాతావరణం నెలకొంది.



## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ కృషితోనే సాధ్యమైన విషయం

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై కోన రాజశేఖర్ హర్షం

**జయభేరి, దేవరకద్ర :**

దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని 3 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల, అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుపొందడంపై జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయాలు దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రజలు ఉంచిన నమ్మకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసం మరింత బలపడిందని ఈ ఫలితాలు స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన అన్ని అభ్యర్థులకు కోన రాజశేఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు మరింత వేగవంతం అయ్యే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్పష్టమైన మద్దతు ప్రకటించారని కోన రాజశేఖర్ తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా రావడం అనేది ప్రజా ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తుందని, దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కోన రాజశేఖర్ స్పష్టం చేశారు.

## సృష్టి సరోగసి కేసులో డాక్టర్ నమ్రత అరెస్టు

**జయభేరి, హైదరా బాద్ :**

సృష్టి సరోగసి కేసులో డాక్టర్ నమ్రతతో పాటు ఆమె కొడుకును ఈడీ అధికారులు అరెస్ట్ చేసారు. గిరిజనుల వద్ద నుంచి బిడ్డలను కోనుగోలు చేసి సరోగసి ద్వారా పుట్టినట్లు నమ్మించి కోట్ల రూపాయలు మోసం చేసినట్లు ఆరోపణ. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్పై దాదుల్లో 30 కోట్ల అక్రమ ఆస్తులున్నట్లు గుర్తించారు. ఎనిమిది బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసారు. మనీ లాండరింగ్ యాంగిల్లో ఈడీ దర్యాప్తు చేస్తోంది. సరోగసీ ముసుగులో చైల్డ్ ట్రాఫికింగ్ కూడా చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 13 :**




తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కవయిత్రి, స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతిని ఆంగ్ల భాష దినోత్సవం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే భవిష్యత్తులో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పలుగుల సతీష్, కుమార్ భూక్య గోవింద్, ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, దూదిపాల జ్యోతి, విశ్వేశ్వరరావు, మాధురి, సుజాత, హరిత, మధుకర్, అంబాజీ, వెంకటలక్ష్మి, చంద్రమౌళి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

**వీరారెడ్డిపల్లిలో....**

తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం, ఉపాధ్యాయులు గీతా, శ్రీనివాస్, జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్, కచ్చిగళ్ళ మల్లయ్య, వసంత విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత దంత, కంటి వైద్య శిబిరం

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 13 :**




తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరుణ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం, ఎంఎస్ రెడ్డి కంటి హాస్పిటల్స్ లైన్స్ క్లబ్ ఆఫ్ మీర్పేట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు 140 మంది విద్యార్థులకు దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తునికి లక్ష్మి రామ్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ అంబటి సునీత కరుణాసాగర్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఉపసర్పంచ్ తాటికొండ నరసింహులు యాదవ్, ఉపాధ్యాయులు గీత, శ్రీనివాస్, జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత, సిహెచ్ విజయ్ కుమార్, కంటి ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులను సన్మానించిన మాజీ శాసనసభ్యులు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కౌన్సిలర్లు కేతావత్ రూప్లా నాయక్ , పొట్ట మురళి, పొట్ట మధు, లకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొన్న రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , నేనావత్ కిషన్ నాయక్ , నీలా రవికుమార్ , కేతావత్ రవీందర్ నాయక్ ,ఇమ్రాన్, బూరన్, సర్పంచ్ బాపోజీ, బిఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ,రమావత్ తులసీరామ్, నేనావత్ నాగార్జున, జమీర్ బాబా, పగిడిమర్రి నాగరాజు, ఎర్ర విజయ్,లింగం, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# గగన్ యాన్ మరింత ఆలస్యం

జయభేరి, బెంగళూరు, ఫిబ్రవరి 13 :




స్రో ప్రతిష్టాత్మక ప్రయోగం మరింత ఆలస్యం కాబోతోందా..? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. అవుననిపిస్తుంది. వీలైనంత త్వరగా ప్రయోగాన్ని చేపట్టి సక్సెస్ కొట్టాలనుకున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ఏదో ఒక అవరోధం ఎదురవుతూనే ఉంది. అవి కూడా ఊహించని అవరోధాలు.. కలలో కూడా.. శత్రు దేశాలు కూడా ఊహించని వైఫల్యాలు ఇటు ఇస్రోని కూడా షాక్ గురి చేసిన ఉదాహరణలు ఇటీవల వరుసగా జరిగాయి. అవే రాకెట్ ప్రయోగం ఫలితాలు.. అదే ఇప్పుడు ఇస్రో ప్రెస్టీజియస్ ప్రాజెక్టు అయిన గగన్‌యాన్ మరింత ఆలస్యం అవుతోంది..!! భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ప్రయోగాల్లో గగన్ యాన్ ప్రాజెక్ట్ ఒకటి. ముందుగా 2027లో గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు ఇస్రో ఏర్పాట్లు మొదలు పెట్టింది. భారత్ చేపట్టనున్న తొలి మానవ సహిత ప్రయోగం కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇస్రో ఎక్కడా రిస్క్ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే ముందు అనేక దశల్లో ప్రయోగాత్మక ప్రయోగాలను చేపడుతోంది..

ఈ టెస్ట్ లాంచ్ ల ద్వారా వ్యోమగాములు క్షేమంగా తిరిగి రావడానికి ఎలాంటి సమస్యలు రాకుండా.. అలాగే అంతరిక్షంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిసేలా ఈ ప్రయోగాలు దోహదం చేస్తాయి. అసలు ప్రయోగం కంటే ముందు ఇలాంటి టెస్ట్ లాంచ్ లు 50 కి పైగా చేపట్టాల్సి ఉంటాయని ఇస్రో ముందే తెలిపింది.అయితే ఇప్పటికే పలు కీలక టెస్ట్ లాంచ్ లను ఇస్రో ఇప్పటికే పూర్తి చేసింది. కానీ ఇంకా కీలక దశలకు స్పందించిన ప్రయోగాలు ఫిబ్రవరి నుంచి పదికి పైగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టాల్సి ఉందని ఇస్రో వర్గాలు అంటున్నాయి. కానీ అందుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్లానింగ్ ప్రకారం ఇస్రో చేపట్టాల్సిన ప్రయోగాలు వైఫల్యం కావడమే.. ఇస్రో జర్నీలో కీలకమైన అత్యంత నమ్మకమైన రాకెట్ గా పేరొందిన రాకెట్స్ వరుస అపజయాలు.. అవును యోగం చేపడుతుంది అంటే మనకంటే ఎక్కువగా పొరుగు దేశాలే వాటి విజయాన్ని నమ్ముతుంటాయి.

అంతగా ఇస్రోకి కలిసొచ్చిన రాకెట్ విఫలం కావడం ఆర్థికంగా జరిగిన నష్టం కంటే సమయం వృథా అవడమే ఇపుడు ఇబ్బందిగా మారింది. ఇటీవల ఇస్రో చేపట్టి విఫలమైన ద్వారా అంతరిక్షంలోకి పంపిన ఇతర దేశాలకు చెందిన 15 ఉపగ్రహాలు వృథా అయ్యాయి. అంటే కమర్షియల్ గా భారత్ పై పెట్టుకున్న నమ్మకాలపై ప్రభావం పడింది. PSLVC62 ప్రయోగ వైఫల్యం కావడంతో ఫిబ్రవరి నెలలో జరగాల్సిన గగన్ యాన్ మరో టెస్ట్ లాంచ్ ఆలస్యం అవుతోంది. ఇక కమర్షియల్ గా భారత్ కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగా సమయానికి చేపట్టాల్సిన ప్రయోగాలకు ప్రాధాన్యతనివ్వాల్సి ఉంది.

దీంతో గగన్ యాన్ ప్రాజెక్టు అనుకున్న సమయానికి జరుగుతుందా లేదా అన్నది ఇప్పుడు పెద్ద అనుమానంగా మారింది.గగన్‌యాన్ ప్రయోగం భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం. ఇందులో ముగ్గురు వ్యోమగాములను కూడా భూమి దిగువ కక్ష్యకు (low ఎర్త్ ఆర్బిట్) తీసుకువెళుతుంది. వ్యోమగాముల సిబ్బందితో కూడిన ఈ మిషన్ అంతరిక్షంలో దాదాపు మూడు రోజులు ఉంటుంది. గగన్‌యాన్ అని పిలువబడే సిబ్బంది లేని ఫ్లైట్ ఇది మొదట అన్ని వ్యవస్థలను పరీక్షిస్తుంది. ఇందులో ప్రయోగాత్మకంగా ప్రయాణీకుడిగా వ్యోమమిత్ర అనే హ్యూమనాయిడ్ రోబోట్ కూడా ఇందులో అమర్చిపెట్టనున్నారు. సమయానికి గగన్‌యాన్ పూర్తి కావాలంటే ముందుగా చేపట్టాల్సిన టెస్ట్ లాంచ్ లు పూర్తి కావాల్సి ఉంది. ఇవన్నీ దాటుకుని ఇస్రో అనుకున్న సమయానికి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గగన్‌యాన్ పూర్తి చేస్తుందా అన్నది చూడాల్సి ఉంది..!

# విజయం వైపు దూసుకెళ్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

- మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసిన కాంగ్రెస్ అభ్యర్థులు
- ఎమ్మెల్యే నిబద్ధతకు గెలుపు నిదర్శనం

జయభేరి, దేవరకద్ర :



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మార్కు ఫలించింది. ఒకపక్క న్యాయవాది వృత్తి చేసుకుంటూనే ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి రాజకీయం వైపు మొగ్గు చూపారు. అందులో భాగంగానే అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి తమ సత్తా చాటారు. రాజకీయంలోకి దిగిన వెంబడే ఆయనను ఎమ్మెల్యే పదవి వరించింది. అప్పటినుండి ఇప్పటివరకు ఆయన గెలుపు పై విజయం సాధిస్తూనే ఉన్నారు. ప్రజల మన్ననలు పొందుతున్నారు. దీనికి ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలే నిదర్శనం అని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రుల వద్ద ఎమ్మెల్యే జిఎంఆర్ కు మంచి చొరవ ఉంది. దీంతో నియోజకవర్గానికి నిధుల వరద కొనసాగుతుంది. అభివృద్ధే లక్ష్యంగా ఆయన నియోజకవర్గంలో పని చేస్తున్నారు. రాత్రి, పగలనక నియోజకవర్గం లోని ఆయా గ్రామాలలో ఆయన గత రెండేళ్లుగా సుడిగాలి పర్యటన జరుపుతున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి పెద్ద ఎత్తున విధులు తీసుకురావాలన్న ఉద్దేశంతోనే ఆయన తపన పడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటివరకు ఆయన సఫలీకృతులయ్యారు. దీనికి ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలే నిదర్శనం. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన, సలహాలతోనే మున్సిపాలిటీ ఎన్నికల్లో బరిలోకి దిగిన కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొంది తమ సత్తా చాటారు. దేవరకద్ర నియోజకవర్గం లోని దేవరకద్ర కొత్తకోట భూత్పూర్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ఎంతో కృషి చేశారు. నియోజకవర్గంలో జరిగిన ఆ కృషికి మంచి ఫలితం లభించిందని చెప్పవచ్చు.



# దేవరకద్రలో బిజెపి అభ్యర్థి విజయం

- దేవరకద్ర మున్సిపాలిటీ బిజెపి మొదటి కౌన్సిలర్ ఉమారాజు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ మొట్టమొదటి బిజెపి పార్టీ కౌన్సిలర్ గా స్థానికుడైన బిజెపి పార్టీ అభ్యర్థి ఉమారాజు విజయం సాధించారు. బిజెపి పార్టీ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి అనుచరుడిగా మంచి పేరు ప్రతిష్టలు ఉన్న ఉమారాజు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ సత్తా చాటారు. ప్రశాంత్ రెడ్డి సూచన, సలహాలతో ఆయన ఈ విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా స్థానిక 4వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ ఉమారాజు మాట్లాడుతూ తన విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇకమీదట అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనకు బిజెపి అభ్యర్థిగా నిలబెట్టిన నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, ఎంపీ డీకే. అరుణమ్మ,జిల్లా, రాష్ట్ర పార్టీ ముఖ్య నాయకులకు ఉమా రాజు ధన్యవాదాలు తెలిపారు.

# ఉప్పల్ పెద్ద చెరువుకి మహర్దశ

- 30 కోట్ల నిధులతో హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువుకి మహర్దశ
- ఫలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కృషి : మాజీ కార్పొరేటర్ బన్నాల గీత
- నాడు హైకోర్టు కాలనీ హెచ్ఎంటి నగర్ రోడ్డు సాధించే విషయంలో.. బండారి రాజిరెడ్డి సక్సెస్
- ఉప్పల్ పెద్ద చెరువు (హైకోర్టు కాలనీ హెచ్ఎంటి) 30 cr చెరువు సుందరీకరణ విషయంలో.. బండారి లక్ష్మారెడ్డి సక్సెస్
- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు : చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్, ప్రజలు

జయభేరి, ఉప్పల్ :




ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ పెద్ద చెరువు (హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువు) చిల్కానగర్ డివిజన్ కి ఆనుకొని ఉన్న ఈ చెరువుకి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కృషితో 30 కోట్ల రూపాయలు చెరువు సుందరీ కరణకు కేటాయించడం జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే కృషి ఫలించిందని చిల్కానగర్ డివిజన్ ప్రజల కోరిక ఆనాడు బండారి రాజిరెడ్డి నేడు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ పెద్ద చెరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఇక చిల్కానగర్ డివిజన్ ప్రజలకు మరియు బీరప్ప గడ్డ డివిజన్ ప్రజలకు దోమల బెడదతో శాశ్వత పరిష్కారం జరుగుతుందని తొందరలో చెరువుని పూర్తిగా ఖాళీ చేసి మూడు ఫీట్ల పూడికతీత తీయించి చెరువు సుందరీ కరణ పనులు మొదలవుతాయని అన్నారు. ఆనాడు చెరువుసుందరీకరణ విషయంలో, ప్రజలకు హెచ్ఎంటి నగర్ వైపు మరియు హైకోర్టు కాలనీ వైపు ఉన్న ప్రజలకు రహదారి ఉండాలని ప్రయత్నం చేశారు, ఈనాడు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చెరువు సుందరీకరణను కూడా వారే చేపట్టడం చాలా అభినందనీయమని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ నాయకులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారికి ఉప్పల్ పెద్ద చెరువు హైకోర్టు కాలనీ హెచ్ఎంటి నగర్ చెరువుకి 30 కోట్ల నిధులు శాంక్షన్ చేసినందుకు వారికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల రుణం తీర్చుకుంటా..

- 9వ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ యమున శ్యామ్



జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా బి ఆర్ ఎస్ తొమ్మిదో వార్డ్ అభ్యర్థిగా యమున శ్యామ్ భారీ మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా యమున శ్యామ్ మాట్లాడుతూ.. అలియాబాద్ గ్రామ ప్రజలు ఎప్పుడు కూడా నాకు అండగా ఉన్నారని, కంటికి రెప్పలా అలియాబాద్ గ్రామ ప్రజలని కాపాడుకుంటానని, అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అలియాబాద్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నా మీద నమ్మకంతో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన తొమ్మిదో వార్డు ప్రజలకి నా విజయం కోసం కృషి చేసిన బి ఆర్ యస్ నాయకులకు, స్నేహితులకు యమున శ్యామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కొత్తకోటలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోటలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కౌన్సిలర్లు కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భవనమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నుకోబడిన గుద్దేటి మాధవి సత్యం దంపతులను అభినందించిన ఆర్యవైశ్య సంఘం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి నూతనంగా కౌన్సిలర్ గా ఎన్నుకోబడిన గుద్దేటి మాధవి సత్యం దంపతులను ఆర్య వైశ్య సంగం నుండి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం సభ్యులు , ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు తదితరులు అభినందనలు తెలియజేసినారు.

# ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో చేరిక



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మున్సిపాలిటీ 5 వ వార్డు ఇండిపెండెంట్ గా గెలిచిన అభ్యర్థి నేనవత్ శ్రీకన్య సేవ్య నాయక్ నేడు ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తీవ్రత కు ముందస్తు చర్యలు



జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి చర్యలు చేపట్టారు.తీదేడు గ్రామంలోని బోర్ మోటార్ల మరమత్తులు చేయించడం జరిగిందన్నారు.నీటి కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య మాజి ఉప సర్పంచ్ ధరణిపతి రమణరావు వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్,గంటెల అలివేలు సోమయ్య,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్,మర్ల యాదగిరి,శివర్ల పర్వతాలు గ్రామస్తులు సిమర్ల శ్రీను యాదవ్,మొరుపోజు లక్ష్మిపతి,జూలురు శ్రీధర్,కలగోని మల్లయ్య,సందె శ్రీశైలం,మల్టిపర్పస్ వర్కర్స్ ఐతమోని భరత్,రాశిక మల్లయ్య,సందె ఎల్లయ్య,సందె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం ధ్వంసం

జయభేరి, మొగల్తూరు :

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మోళ్ళపర్రు బీచ్ వద్ద సుమారు రూ.24 లక్షల విలువైన నాటు సారా, మద్యం బాటిల్లను అధికారులు ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ నయీం, నర్సాపురం ఆర్డీవో దాసిరాజుల, అడిషనల్ ఎస్పి సమక్షంలో జెసిబి తో బాటిల్ తొక్కించారు. గత ఏడాదిగా నర్సాపురం సబ్ డివిజన్ పరిధిలో ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో పెద్ద ఎత్తున ఎన్డీపిఎల్ , డిపిఎల్ మద్యంతో పాటు నాటు సారా కూడా పట్టుబడింది ఇలా వివిధ సర్కిలలో పట్టుకున్న ఈ మధ్యన్ని బీచ్ వద్దకు తీసుకువచ్చారు. పోలీస్ , రెవెన్యూ, ఎక్సైజ్, ఫైర్ పంచాయతీ శాఖల అధికారుల సమక్షంలో మొత్తం మద్యం బాటిల్ పూర్తిగా ధ్వంసం చేశారు.



# చిక్కుల్లో పడ్డ ఏఆర్ రెహమాన్

ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన ప్రతిష్ఠాత్మక చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' రెండో భాగానికి సంగీతం అందించిన ఏ.ఆర్.రెహమాన్ స్వరపరిచిన 'వీరా రాజా వీర' పాటపై కాపీరైట్ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ పాట బాణీ తమ పూర్వీకులు స్వరపరిచిన శివస్తుతి నుండి తీసుకున్నదేనని ఆరోపిస్తూ ఉస్తాద్ ఫయాజ్ వసిఫుద్దీన్ కోర్టును ఆశ్రయించారు. కాపీరైట్ చట్టం కింద కేసు నమోదు కావడంతో ఈ వివాదం న్యాయపరమైన దిశగా సాగుతోంది.పలు దఫాల విచారణ అనంతరం గత ఏడాది ఏప్రిల్‌లో ఢిల్లీ హైకోర్టు ఈ పాట వినియోగంపై తాత్కాలిక ఆదేశాలు జారీ చేస్తూ రెహమాన్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మద్రాస్ టాకీస్ రెండు కోట్ల రూపాయలను జమ చేయాలని సూచించింది. అయితే అదే ఏడాది సెప్టెంబర్‌లో డివిజన్ బెంచ్ ఆ మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసింది. దీంతో ఫయాజ్ వసిఫుద్దీన్ తాజాగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా ను ఆశ్రయించారు. శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తి జోయ్ మాల్య బాగ్చి సభ్యులైన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ సందర్భంగా రెహమాన్ ఆ పాట డాగర్వాణి సంగీత సంప్రదాయం నుండి ప్రేరణ పొందిందని ఇప్పటికే అంగీకరించారని, అలాంటప్పుడు ఆ సంప్రదాయానికి సంబంధించిన కుటుంబ సభ్యుల పేరును ప్రస్తావించడం లో తప్పేముందని ధర్మాసనం ప్రశ్నించింది. డాగర్ కుటుంబ సభ్యులు తొలుత ఈ స్వరాన్ని ప్రదర్శించారని పేర్కొనడం సమంజసమని, ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని న్యాయమూర్తులు సూచించారు. ఇప్పుడు రెహమాన్ తీసుకునే నిర్ణయం తుది తీర్పుపై ప్రభావం చూపదని కూడా ధర్మాసనం స్పష్టం చేసింది. ఘరానాలకు చెందిన కళాకారులు శాస్త్రీయ సంగీతాన్ని పరిరక్షించేవారని, వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి బాగ్చి అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ కేసు విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేశారు. దీంతో సంగీత రంగంలోనూ, సినీ వర్గాల్లోనూ ఈ కేసు ఆసక్తికరంగా మారింది.

# వారణాసి జోనర్‌పై క్లారిటీ



అగ్ర దర్శకుడు రాజమౌళి తన సినిమాల తాలూకు కథా వివరాల్ని వెల్లడించడానికి అంతగా సంకోచించరు. షూటింగ్‌కు ముందే ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి బేసిక్ స్టోరీలైన్‌ను రివీల్ చేస్తుంటారు. కానీ మహేష్‌బాబుతో రూపొందిస్తున్న తాజా చిత్రం 'వారణాసి' విషయంలో మాత్రం రాజమౌళి తన రెగ్యులర్ పంథాకు భిన్నంగా వెళ్లారు. ఇప్పటివరకు కథ గురించి ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో ప్రదర్శించిన గ్లింప్స్‌లో సైతం కథా నేపథ్యాన్ని పూర్తిగా బయటపెట్టలేదు. భారతీయ ఆధ్యాత్మికత, సైన్స్ కలబోసిన కథాంశమని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. మొత్తంగా 'వారణాసి' సినిమా జోనర్‌పై ప్రేక్షకులు కన్‌ఫ్యూజన్‌లో పడ్డారు. ఈ నేపథ్యంలో తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా జోనర్‌పై రాజమౌళి స్వయంగా స్పందించారు. 'వారణాసి' సైన్స్ ఫిక్షన్ ఫీల్‌తో ఉంటుందని, అయితే పూర్తిగా అదే కాన్సెప్ట్ కాదని అన్నారు. ఫాంటసీ మైథలాజికల్ ఫిల్మ్‌గా రూపొందిస్తున్నామని స్పష్టతనిచ్చారు. దీంతో ఈ సినిమా జోనర్‌పై క్లారిటీ వచ్చినట్లయింది. దాదాపు 1300కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ప్రియాంకచోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకురానుంది.

# డ్రగ్స్ కేసులో సినీ నటి అంజు కృష్ణ అరెస్ట్!



సినీ నటి అంజు కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్స్ కేసులో ఆమెను చెన్నై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... చెన్నైలోని వలసరవాక్కంలో యాంటీనార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ నిర్వహించిన దాడుల్లో అంజు కృష్ణతో పాటు మరో ఎనిమిది మందిని అరెస్టు చేశారు.
ఈ ఆపరేషన్‌లో మెథాంఫెటమైన్, గంజాయి, ఎల్ఎస్‌డీ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. అంజు కృష్ణతో సహా అరెస్టు అయిన వారందరినీ తదుపరి విచారణ కోసం అదుపులోకి తీసుకున్నట్టుగా వెల్లడించారు.
కేరళలోని త్రిస్సూర్ జిల్లాలోని పళయన్నూరు గ్రామానికి చెందిన 31 ఏళ్ల నటి అంజు కృష్ణ... తమిళ, మలయాళ సినిమాల్లో రాణిస్తున్నారు. అంజు కృష్ణ తన కెరీర్‌ను మోడలింగ్‌తో ప్రారంభించి... 2019లో గృహలక్ష్మి ఫేస్ ఆఫ్ కేరళ టైటిల్‌ను గెలుచుకున్నారు. ఆ తర్వాత అంజు కృష్ణ యాక్టింగ్ వైపు అడుగుపెట్టారు. షార్ట్ ఫిల్మ్స్ నటించి... తమిళ చిత్రం 'వెల్లిమలై'లో తన మొదటి ప్రధాన పాత్రను పోషించారు. ఆ తర్వాత ఆమె జోజు జార్జ్ నటించిన 'ఆరో', కామెడీ చిత్రం 'సుమేష్ అండ్ రమేష్', 'ఆకాశం కడన్న' వంటి మలయాళ చిత్రాలలో నటించారు.



# నమ్మిన వారంతా ఫూల్సే!

సినీ పరిశ్రమ అంటేనే పుకార్లకు నిలయం. ఎప్పుడు ఎవరితో ఎవరికి లింకు పెట్టి రాస్తారో కూడా తెలియని పరిస్థితి. ఈ విషయంలో బాధితులైన తారలు చాలామందే ఉన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్న టాపిక్ ధనుష్, మృణాళ్‌ఠాగూర్‌లదే. ఎయిర్‌పోర్టుల్లోనూ, వేడుకల్లోనూ అనుకోకుండా వీరిద్దరూ కలిసి కనిపించడంతో వీరి ప్రేమను సోషల్ మీడియా ఖరారు చేసింది. ధనుష్, మృణాళ్ ప్రేమలో ఉన్నారనీ, వాలెంటైన్స్ డే రోజున పెళ్లితో ఒకటి కాబోతున్నారని ఓ వార్త సోషల్ మీడియాలో బలంగా వైరల్ అవుతున్నది.
దీనిపై తాజాగా మృణాళ్ స్పందించింది. 'అసలు ఈ పెళ్లి రూమర్స్ ఎలా మొదలయ్యాయో.. ఎక్కడి నుంచి స్టార్టయ్యాయో అర్థంకావడం లేదు. నిజానికి ఇది పచ్చి అబద్ధం. ఎవరైతే ఈ పెళ్లి వార్తను నిజమని నమ్మారో, వాళ్లకి ఈ నెల 14న రాబోతున్న వాలెంటైన్స్ డే, ఏప్రిల్ 1 లాంటిది. వారందరూ ఫూల్సే' అంటూ అసలు నిజాన్ని చెప్పింది మృణాళ్‌ఠాగూర్.

# ధురంధర్: ది రివెంజ్‌పై భారీ అంచనాలు... గల్ఫ్ రిలీజ్ మేకర్స్‌కు కీలక సవాల్




ఇండియన్ బాక్స్ ఆఫీస్ వద్ద ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధురంధర్: ది రివెంజ్' ఈ ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే మొదటి భాగం సాధించిన అద్భుత విజయంతో ఈ సీక్వెల్‌పై సినీ వర్గాల్లోనే కాకుండా ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి పార్ట్‌లో ఉన్న మాస్ ఎలిమెంట్స్, యాక్షన్ సన్నివేశాలు, కథన శైలి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోవడంతో రెండో భాగాన్ని మరింత భారీ స్థాయిలో తెరకెక్కించారని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రేక్షకులకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు. గతంలో మొదటి భాగం విడుదల సమయంలో గల్ఫ్ దేశాల్లో ఈ సినిమా నిషేధానికి గురవ్వడం నిర్మాతలకు పెద్ద దెబ్బగా మారింది. ఆ నిషేధం కారణంగా దాదాపు 100 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే థియేట్రికల్ రిలీజ్‌కు అడ్డంకులు ఎదురైనా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో విడుదలైన తర్వాత ఈ సినిమా అప్రతిహతమైన విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా నెట్‌ఫ్లిక్స్‌లో గల్ఫ్ దేశాల్లోనే అత్యధికంగా వీక్షించిన భారతీయ చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించడం విశేషం. అంతేకాకుండా పాకిస్థాన్‌లో కూడా ఈ చిత్రానికి అనూహ్యమైన ఆదరణ లభించడం చిత్ర బృందానికి ఊరటనిచ్చింది.ఈసారి మాత్రం గల్ఫ్ దేశాల్లో సెన్సార్ అనుమతులు పొందడం మేకర్స్‌కు పెద్ద సవాల్‌గా మారింది. అక్కడ విడుదలకు మార్గం సుగమమైతే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రావడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. మొదటి భాగంలో జరిగిన చిన్న చిన్న తప్పులను సరిదిద్దుకుంటూ, కథనం నుంచి టెక్నికల్ అంశాల వరకు ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుని ఈసారి చిత్రాన్ని అత్యున్నత స్థాయిలో రూపొందించారని సమాచారం. యాక్షన్, ఎమోషన్, విజువల్ గ్రాండియర్ కలయికగా వస్తున్న ఈ సీక్వెల్ ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**